

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 15, నవంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## బీఆర్ఎస్ ప్రభుత్వంలో పడిన

# ఇబ్బందులు చాలు

- ఆరు గ్యారెంటీలతో ప్రజలకు సంక్షేమం
- సమస్యల పరిష్కారం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం
- మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్‌సి అండగా నిలుద్దాం
- సాగు, తాగునీరు అందించిన ఘనత భట్టిదే..
- ఓటు అనే ఆయుధంతో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి..
- ఎన్నికల ప్రచారంలో మల్లు నంది, సూర్య విక్రమాదిత్య
- దేశినేనిపాలెం, మడుపల్లి, అల్లినగరం, బయ్యారం గ్రామాల్లో భట్టి నినాదాలతో హెూరెత్తిన జననీరాజనం



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

అమలు కాని హామీలు ప్రజలను మభ్యపెట్టే మాటలతో పదేళ్ల కాలంగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని తిప్పికొట్టాలని, సిపిఐ, టిడిపి, వైఎస్సార్ టిపి, జనసమితి బలపరిచిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఓటుతో మద్దతుగా నిలవాలని మధిర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందినివిక్రమార్క, వారి తనయుడు సూర్య విక్రమాదిత్య ప్రజలను కోరారు. మంగళవారం మిగతా 2లో..

## రుద్రాక్షపల్లిలో సండ్రకు

# జననిరాజనం..



సత్తుపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సత్తుపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న సండ్ర వెంకట వీరయ్య కు రుద్రాక్షపల్లి గ్రామంలో ప్రజల నుండి అపూర్వ స్వాగతం లభించింది. ప్రచారం కోసం మంగళవారం రుద్రాక్షపల్లి గ్రామానికి విచ్చేసిన సండ్ర వెంకట వీరయ్యకి బ్రహ్మరథం పట్టిన ప్రజానీకం ఘనంగా స్వాగతం పలికారు. భారీ ర్యాలీగా పాల్గోని అభిమాన నేత సండ్రకు ప్రజలు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. రుద్రాక్షపల్లిలో సండ్రకు వచ్చిన ప్రజా స్పందనను చూసి కాంగ్రెస్ బేంబేలెత్తిందని సండ్ర అభిమానులు తెలిపారు. నాలుగోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు నినాదాల హెూరు పండు ముసలి నుండి ఆడబిడ్డల వరకు అందరూ ఎదురొచ్చి మరి చాటిన అభిమానంతో ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య కృతజ్ఞతలు తెలిపారు.





## కందాల కంట

# కన్నీరు

- ఓదార్చిన ఎంపీ నామ, ఇతర నేతలు
- మండల బూతు కమిటీ భాద్యుల సమావేశంలో ఘటన సమావేశంలో ఎంపీ నామ, ఎంపీపీలు జడ్పీటీసీలు, ఇంచార్జి జీవన్ కుమార్
- సమావేశాన్ని ప్రారంభిస్తూ కన్నీరు ఆపుకోలేకపోయిన కందాల..
- కందాల మేమున్నామని నినదించిన కార్యకర్తలు..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

పాలేరు బీఆర్ యస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి తీవ్రమైన భావోద్వేగానికి లోనయ్యారు. బూతు కమిటీలు, మండల ఇంచార్జిలు, పాల్గొన్న సమావేశంలో తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ ఒక్కసారిగా భావోద్వేగానికి లోనైయ్యారు ..నా ప్రియమైన కార్యకర్తలకు, గత ఐదు సంవత్సరాలుగా.. మిగతా 2లో..



# కందాల కంట కన్నీరు..

(మొదటిపేజీ తరువాయి..)

నేను... అంటూ ఒక్కసారిగా తన నోటి నుంచి మాటరాలేదు .. కన్నీటి పర్యంతమయ్యారు పక్కనే ఉన్న ఎంపీ నామ నాగేశ్వ రరావు ఇతర నేతలు లేచి ఆయన్ను వారించారు. ప్రత్యేకించి నామ ఉపేం దర్ రెడ్డిని వద్దు, వద్దు మేమంతా ఉన్నాం అంటూ సముదాయించారు. దీంతో సమా వేశానికి వచ్చిన వారంతా షాక్ అయ్యారు. ఈ లోపు కార్యకర్తలు జై కందాల అంటూ నినదించారు. కొందరు మేమున్నామంటూ మద్దతు పలికారు. మాములుగా కందాల ధైర్యవంతుడు అనే పేరు ఉంది. అందరికి దైర్యం చెప్పే ఉపేందర్ రెడ్డి ఒక్క సరిగా కంటతడిపెట్టడం అందరిని కదిలిం చింది. తనకోసం పనిచేస్తున్న కార్యకర్తలను చూసి ఒక్కసారిగా కందాల భావోద్వేగానికి గురైయ్యా రని బీఆర్ యస్ నేతలు అన్నారు. పాలేరు లో ఆయన గెలుపు పట్ల డోకాలేదని బీఆర్ యస్ నేతలు ఆయన అనుయాయులు అంటున్నారు. అసలు కందాల కన్నీళ్లు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని మరికొందరు అంటున్నారు. పాలేరు లో బీఆర్ యస్ తరుపున కందాల పోటీచేస్తుండగా, కాంగ్రెస్ తరుపున పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పోటీచేస్తున్నారు. వీరిద్దరి మధ్య హెూరాహెూరీ పోటీ జరుగు తోంది ఎవరు గెలుస్తారు అనేదానిపైనా బెట్టింగులు, చర్చోప చర్చలు జరుగుతున్నాయి.

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్..

## - కాంగ్రెస్ గూటికి ఖమ్మం డిప్యూటీ మేయర్ దంపతులు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** అధికార బీఆర్ఎస్ పార్టీకి వరుసగా షాకులు తగులు తున్నాయి. ఇటీవలే కొందరు కార్పోరేట్ లు తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ లోకి వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా గులాబీ పార్టీకి చెందిన ఖమ్మం కీలక నేత దంపతులు తుమ్మల సమక్షంలో హస్తం గూటికి చేరారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... ఖమ్మం జిల్లా కాంగ్రెస్ గూటికి ఖమ్మం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా - ముక్తార్ దంపతులు. బిఆర్ఎస్ కు రాజీనామా. ముక్తార్ సుడా డైరెక్టర్ గా నగర మైనారిటీ అధ్యక్షుడిగా ఉన్నారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వంలో పడిన ఇబ్బందులు చాలు

(మొదటిపేజీ తరువాయి..)

సాయంత్రం మధిర మున్సిపాలిటీ పరిధిలోని దేశినేనిపాలెం, మడుపల్లి, అల్లిన గరం, బయ్యారం గ్రామాల్లో రోడ్ షో తో ఎన్ని కల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామాలకు చేరుకున్న వీరికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు భట్టి విక్రమార్క మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రజలు నీరాజ నాలు పలికారు. ఈ సందర్భంగా నందిని విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం కాంగ్రెస్ పార్టీ శ్రీమతి సోని యా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని, రాష్ట్రం ఏర్పాటు చేసిన తర్వాత అది కారం చేపట్టిన టీఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ పేరుతో దొరల పాలనను కొనసాగిం చిందని విమర్శించారు. నీళ్లు నిధులు నియామ కాలు మాటలను లక్ష్యాలను నెరవేర్చడంలో విఫలమైన ప్రభుత్వం పాలకులు ప్రజలని మాయమాటలతో అమలు కాని హామీలతో మభ్యపెడుతూ మోసం చేస్తూ వచ్చారని విమ ర్శించారు. పదేళ్ల కాలంగా జరుగుతున్న ఈ పాలనకు చరమగీతం పాడి రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను ప్రజల సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఆరు గ్యారెంటీ పథ కాలతో మీ ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత భట్టి విక్రమార్క దేనని, పదేళ్ల కాలంగా టిఆర్ఎస్ ప్రభుత్వం మధిరకు మధిర నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యమని అన్నారు. ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధి, మహిళల సాధికారత, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ గృహాలు, ఉపాధి పథకాలు ప్రజల సంక్షేమానికి భట్టి విక్రమార్కతోనే సాధ్యమని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలుపరిచడం జరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమానికి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడే అభ్యర్థిగా నాయకుడిగా భట్టి విక్రమార్కకు అండగా నిలవాలని,ఆయనకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు సిపిఐ పార్టీ నాయకులు,టిడిపి, వైఎస్సార్ టిపి,జనసమితి, మహిళలు, యువకులు అభిమానులు పాల్గొన్నారు.



# భట్టిని మీ బిడ్డగా ఆదరించండి..





**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర నియోజకవర్గం అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి భట్టి విక్రమార్క చేసిన కృషిని గుర్తించి మరోసారి అండగా నిలవాలని మధిర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ప్రజలను కోరారు. మంగళవారం మధిర పట్టణంలోని 20వ వార్డులో ఆమె కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లిన ఆమె బొట్టుపెట్టి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల హామీ పత్రాలను అందజేసి భట్టి విక్రమార్క కు అండగా నిలవాలని కోరారు. ఈ క్రమంలో ఆమె పలువురు వృద్ధులను ఇల్లు లేని నిరుపేదలను కలిసి ముచ్చటించారు. వారి సమస్యలను తెలుసుకున్న ఆమె కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే కాకుండా కొత్త రేషన్ కార్డులను అందించడం జరుగుతుందని తెలిపారు ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలను అందించడమే కాకుండా గ్యాస్ సిలిండర్లను 500 రూపాయలకే అందించడం జరుగుతుందని, ప్రతి గృహానికి 200 యూనిట్ల విద్యుత్ను ఉచితంగా అందించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ అని ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని నందినివిక్రమార్క గారు పేర్కొన్నారు. మధిర నియోజకవర్గం అభివృద్ధికి జిల్లా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని, భట్టి విక్రమార్కకు మద్దతుగా నిలిచి అఖండ విజయంతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళ నాయకులు పాల్గొన్నారు.









# రూరల్‌లో కందాళకు నీరాజనం

## మరోసారి ఆశీర్వదించండి: కందాళ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేశారన్నారు.రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బందు, బీసీ బందు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ గారి కే దక్కిందన్నారు.బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతినెల 3 వేల రూపాయకు అందిస్తామని, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఆసరా పింఛన్లను ఐదువేలకు, వికలాంగుల పింఛను 6వేలకు, రైతుబంధును 16 వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామన్నారు. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతోపాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామన్నారు.ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ నామా నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ ఎన్నిక సమన్వయకర్తలు మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి, బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్ పాల్గొన్నారు.

# ఖానాపురం హవేలీలో తుమ్మలకు ఘన స్వాగతం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మంగళవారం ఉదయం ఖమ్మం పట్టణ 6వ డివిజన్ ఖానాపురం హవేలీ ప్రాంత కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డివిజన్ అధ్యక్షులు వీరయ్య గౌడ్, మోత్కూరి బుచ్చయ్య, ఎల్లంపల్లి హనుమంతరావు ఏలూరు శ్రీనివాసరావు, బుజ్జి, నల్లమల శ్రీనివాసరావు, తదితర నాయకులు కలిసి మహిళలు యువకులు డప్పు కోలాటంతో తుమ్మల కి స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించారు . అనంతరం ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రివర్యులు విజయాన్ని ఆకాంక్షిస్తూ ఏర్పాటుచేసిన సభలో తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల మాట్లాడుతూ... యథా రాజా తథా ప్రజా అన్నట్టు అధికార పార్టీ నేతలు బెదిరించి భూ కబ్జాలు చేస్తోన్నారు. కార్పొరేటర్లు బరితెగించి దందాలు చేస్తోన్నారు. కాంగ్రెస్ నాయకులను బెదిరించే వారిని మహిళలే చెప్పుతో కొడతారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు తెలంగాణ కల సాకారం చేసిన సోనియమ్మ రాహుల్ గాంధీ రుణం తీర్చుకోవాలన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబం కోసం మద్దతు గా ఉండాలి దేశంలో మత సామరస్యం మంట కలిసేలా కొన్ని శక్తులు ప్రయత్నం చేస్తున్నారు. దేశంలో విద్వేషం లేకుండా భారత్ జోడో యాత్ర తో రాహుల్ గాంధీ ఐక్యం చేశారు. మహిళల వికాసం కోసం సోనియా గాంధీ మహాలక్ష్మి పథకం రూప కల్పన చేశారు. రైతుల కోసం కౌలు రైతులు కోసం రైతు భరోసా పథకం కాంగ్రెస్ పాలనలోనే ఏ దేశంలో పుట్టినా సోనియా గాంధీ సాటి మహిళల కష్టాలు తెలుసు కర్ణాటక లో మాదిరి తెలంగాణ లో ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జావిద్, బిక్కసారి నాగేశ్వరావు, వీరభద్రం, స్వరూప రాణి, భాను ప్రసాద్ తో పాటు, పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు పంతంగి వెంకటేశ్వర్లు తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు.



### వచ్చే ఎన్నికల్లో వెన్నుపోటుదారులకు

# ప్రజలు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

వచ్చే ఎన్నికల్లో వెన్నుపోటు దారులకు ప్రజలు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం పక్కా అని ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరం 14, 15వ డివిజన్ నందు నిర్వహించిన రోడ్ షోలో పువ్వాడ పాల్గొని మాట్లాడారు. ఖమ్మం నగరంలో ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధి చేశానని అన్నారు. అల్లిపురంలో నెం.58 ద్వారా ప్రతి ఇంటికి పట్టాలు ఇప్పించన విషయం గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలు ప్రజలకు అందించడం నా కర్తవ్యం గా భావించా కాబట్టే ప్రతి పథకం మీకు అందేలా చేశానని పేర్కొన్నారు. వెన్నుపోటు దారులను, మోసగాళ్ళకు ప్రజలు ఈ ఎన్నికల్లో సరైన రీతిలో బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ను మళ్ళీ గెలిపించుకునేందుకు కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.



# కాంగ్రెస్ నుండి 70 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

## - కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించినా మదన్ లాల్

**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

కారేపల్లి లో దామెర్ల నాగరాజు అంబేద్కర్ నగర్ యూత్ లీడర్ ఆధ్వర్యంలో కారేపల్లి లో కాంగ్రెస్ నుంచి 70 కుటుంబాలు మంగళవారం వైరా నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలకు పెద్ద ఎత్తున ఆకర్షితులై బీఆర్ఎస్ లో పార్టీ చేరడంలో సంతోషమని పార్టీలోకి వచ్చిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. అదేవిధంగా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కారు గుర్తుపై పోటీ చేస్తున్న నన్ను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు .ఇప్పటికే వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి పెద్ద ఎత్తున వలసలు జరుగుతున్నాయని రానున్న రోజుల్లో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి కేసీఆర్ సంక్షేమ పథకాలను వివరించాలి అన్నారు. ఈ కార్యక్రమంలోజూపల్లి అశోక్, మహబూబ్ ,సన్నీ ,చింటూ, చీకుర్తి రమేష్, కుమారస్వామి, మురళి, సురేషు ,శివ నరేష్, వడ్లకొండ సాంబ, రిక్షా సాంబ , రాములు, చంద్రావు , సమ్మయ్య ,శివ, జాన్ వెస్లీ ,సురేష్ భద్రాజి బిక్షపతి దయాకర్ ,కమలాకర్, సుమంత్ పాల్గొన్నారు.

# తుమ్మల గెలుపు కోసం కోడలు ప్రచారం..

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ అయన కోడలు తుమ్మల దీప్తి ప్రచారం నిర్వహించారు. ఖమ్మం పట్టణంలోని 12వ డివిజన్ లో మంగళవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ మాజీ మంత్రి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని స్థానిక టిడిపి నాయకులతో కలిసి దీప్తి ప్రచారం నిర్వహించారు. తుమ్మల నాగేశ్వరరావు కోడలు తుమ్మల దీప్తి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు తెలుగు యువత నాయకులు కూచిపూడి జై, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.



# జోరుగా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల ప్రచారం

- భట్టి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- కాంగ్రెస్ గెలుపుతో గ్రామాలు ఎంతో అభివృద్ధి
- పేదలకు మేలు కాంగ్రెస్తోనే సాధ్యం
- ప్రచారంలో బోనకల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను గడపగడపకు ప్రచారంలో భాగంగా సోమవారం కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువతరం అందరూ కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రతి ఒకరికి అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అత్యున్నతమైన ప్రధాన పార్టీగా భారతదేశ నిర్మాణంలో అనుభవం ఉన్న పార్టీగా గుర్తింపు ఉన్నదనీ, కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజలకు ఎంతో అభిమానమని,ఇందిరాగాంధీ ఇచ్చిన భూములు కట్టించిన ఇళ్లల్లో ఇప్పటికే చాలామంది హాయిగా గడుపుతున్న వారు కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రతిఫలాలు పొందిన ప్రతి ఒక్కరూ హృదయాల్లో కాంగ్రెస్ పార్టీ చెరగని ముద్ర వేసుకుందని హస్తం మన అందరి నేస్తం అనే నినాదంతో ఈసారి తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గాలి విస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు మేలు జరుగుతుందని, సామాన్యులకు నిత్యవసర సరుకులు సరసమైన ధరలలో అందుబాటులో తేవాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్ళా పాత రోజులు వస్తాయని, గ్రామంలోని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని, పేదలకు మేలు చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ నేనని, మీ అందరి సహకారంతో మరల కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని తెలియజేశారు.



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో బట్టి విక్రమార్క విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సహకరించాలని, గ్రామంలో గత మూడు పర్యాయాలుగా భట్టి విక్రమార్క గెలుపుతో ఏకధాటిగా సీసీ రోడ్లు మంజూరు చేయించి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, నాలుగో సారి కూడా మదిర నియోజకవర్గంలో భట్టి విక్రమార్క గెలుపుతో గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య సైదానాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటేశ్వరరావు, బండి వెంకటేశ్వర్లు, షేక్ గఫూర్, యార్లగడ్డ కృష్ణయ్య, రావుట్ల రామాచారి, ఆంతోటి వెంకటేశ్వర్లు, బానోత్ వెంకటేశ్వర్లు (ఠాగూర్), బానోతు జ్వాలా, భూక్య బాలకృష్ణ, గంగాధర్, బానోత్ తరుణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవితాంతం పేద బడుగు బలహీన వర్గాల

# ప్రజల కోసమే పని చేస్తా

- సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య



**కెరటం న్యూస్ నవంబర్ 14 దుమ్ముగూడెం:**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం బడుగు బలహీన వర్గాల పేదల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేస్తానని భద్రాచలం నియోజకవర్గం సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య అన్నారు మంగళవారం మండలంలో ఆయన పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సింగవరం. ఎన్.లక్ష్మీపురం వైట్ నగరం తరుబాకా రామారావు పేట గ్రామాలలో పర్యటన చేసి ప్రజల ఓట్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ ఓట్లు అభ్యర్థించడానికి వెళ్లిన సందర్భంలో ప్రతి గ్రామంలో ప్రజలు పూలమాలల తో స్వాగతం పలికి హారతులు పట్టి ఆదరిస్తున్నారని ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థి మాకు కావాలని ఆయన గెలుపు కోసం మేమంతా కృషి చేస్తామని ప్రజలు గుండె ధైర్యం ఇస్తున్నారని అన్నారు గతంలో వామపక్ష పార్టీ ఎమ్మెల్యేల గా గెలిచిన దివంగత నాయకులు కుంజా బుజ్జి సున్నం రాజయ్యలు ఎమ్మెల్యేలుగా గెలిచి తమ పార్టీ అధికారంలోకి లేకున్నా తమ గొంతును అసెంబ్లీలో వినిపించి ప్రభుత్వం మెడల వంచి నిధులు సాధించి ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారని వారి వారసుడిగా నన్ను ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే భద్రాచలం నియోజకవర్గాన్ని మౌలిక వసతులైన సాగునీరు తాగునీరు విద్యా వైద్యం రోడ్లు చెక్ డ్యాములు అనేక రకాల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ లొ భద్రాచలం అసెంబ్లీ ప్రజల వానిని వినిపించి అభివృద్ధికి శక్తివంతన లేకుండా కృషి చేస్తానని అన్నారు మండలంలో పత్తి వరి ఎండిపోయి రైతులకు అపారమైన నష్టం జరిగిందని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ. మర్మం. చంద్రయ్య తురుబాక ఉపసర్పంచ్ బొల్లి సత్యనారాయణ సాంబశివరావు వరుస చిన్నారావు సోడి శ్రీను బిల్ల ముత్యాలరావు లక్ష్మి రాంబాబు కొమరం చంటి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





## దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**కెరటం న్యూస్ నవంబర్ 14 దుమ్ముగూడెం :**

బాలల దినోత్సవం పురస్కరించుకొని మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలలో సెల్ఫ్ టీచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు మండల పరిధి దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు బాలాల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవి రామారావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠశాలలో 6 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులు తమ తమకు కేటాయించిన తరగతి గదులలో వివిధ సబ్జెక్ట్ వారిగా విద్యార్థి విద్యార్థులకు బోధించారు, విద్యార్థులు ఇంగ్లీష్ సబెక్ట్ బోధించిన యశస్వినీ , గణితం బోధించిన –రోహిత్, హర్షిత – ఫిజికల్ సైన్స్, పిడి గా మహీంద్రా నిర్వహించారు, వారికి సహకరించి ప్రతి విద్యార్థి పాఠ్యాంశాలు చక్కగా విని, తమ తమ నోట్ బుక్స్ లో రాసుకోవడం జరిగింది, వారి వారి తరగతి గదులను, ప్రధానోపాధ్యాయుల హొదా లో శ్రీ చైతన్య డీఈఓ గ భాధ్యతలు నిర్వహించిన సిద్దార్ద్ , వారిరువురు తరగతి గదులను పరిశీలించి తగిన సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమానికి ఎస్ ఎం సి సభ్యులు ప్రతి తరగతి లో జరుగుతున్న భోధన కార్యక్రమాన్ని పరిశీలించారు ప్రత్యేక ఆకర్షణ గా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి, ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి సభ్యులు షేక్, హుస్సేన్ అహ్మద్, సరిత, మరియు టీచర్స్ లక్ష్మణ్, సత్యనారాయణ, రామక్రిష్ణ, మైకేల్, శాస్త్రి, కోటేశ్వరీ, సరోజిని, రజనీ, తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు బీజేపీ ఎన్నికల ప్రచారం

**కెరటం న్యూస్, నవంబర్ 14 దుమ్ముగూడెం:**

గడపగడపకు బిజెపి ప్రచార కార్యక్రమంద్వారా భారతీయ జనతా పార్టీ దుమ్ముగూడెం మండలంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించింది ఈ కార్యక్రమం ద్వారా మండలంలో పలు గ్రామాల్లో గడపగడపకు తిరిగి కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి భారతీయ జనతా పార్టీ కమలం గుర్తుకి ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి కుంజా ధర్మారావును గెలిపించాలని ఆ పార్టీ శ్రేణులు ఓట్లని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల సోషల్ మీడియా కన్వీనర్ కాకా రాంబాబు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం లో అభివృద్ధి బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, ఒక్కసారి బిజెపి పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు గతంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఏర్పడ్డాక పాలించిన టీఆర్ఎస్ పార్టీలు ప్రజలను దోచుకున్నాయే తప్ప వాటి వల్ల ప్రజలకు ఎటువంటి మేలు జరగలేదని అన్నారు ఒకటి కుంభకోణాల పార్టీ అయితే మరొకటి కుటుంబ పాలన పార్టీ అని ఎద్దేవా చేశారు నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్రంలో ప్రజా పలన సాగుతుందని తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి అధికారం ఇస్తే ఇక్కడ ప్రజాపాలన సామాజిక తెలంగాణ చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఆపక శ్రీనివాస్, రాము, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్కే తెలుగుదేశం పార్టీ మద్దతు

**కెరటం న్యూస్ నవంబర్ 14 దుమ్ముగూడెం :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ప్రత్యక్షంగా పోటీలో లేనందున ఆ పార్టీ మద్దతు కాంగ్రెస్ పార్టీకేనని తెలుగుదేశం పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కొమరం దామోదర్ రావు అన్నారు ఈ మేరకు ఆ పార్టీ సమావేశం మంగళవారం సీతారాంపురంగ్రామం లో జరిగింది నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో బి.ఆర్.ఎస్.ప్రభుత్వ వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కి ఓటువేసి గెలిపించేందుకు, కార్యకర్తలు, అభిమానులు పనిచేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టు విషయంలో ముగ్గురు పెద్దల సహకారంతో జగన్ మోహన్ రెడ్డి విచక్షణారహితంగా ప్రవర్తిస్తూ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి సొంత రాజ్యాంగం అమలు పరుస్తున్నాడని,, సహకరిస్తున్న వారికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కెల్లావేణు, పాతూరి ప్రసాద్, దండుగుల రాధాకృష్ణ, మట్టావీరయ్య,,కొల్లి గోవిందం గారు,కొడాలి సుబ్బారావు, ఆలవెంకట కృష్ణ, కోయిలమూడి సాగర్,గోగినేని రామ్మోహన్, శ్రీనివాస్,, కొల్లి శ్రీనివాసరావు, సింహాద్రి రాజేష్,కొటారి రామకృష్ణ, కొల్లి కాంతారావు, అన్నెం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సునామీలో పువ్వాడ ఓటమి ఖాయం

- కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణలో కాంగ్రెస్ సునామీ వీస్తోందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి అన్నారు. ఖమ్మంలో పువ్వాడ ఓడిపోతున్నాడని ధీమా వ్యక్తం చేస్తున్నారు. భయంతో కార్పొరేటర్లపై దాడులు, బైండోవర్ కేసులు పెడుతున్నారన్నారు. అధికార మదంతో చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే నీ ఇంటికి వచ్చి నిలదీస్తా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓడిపోయిన తక్షణం.. వలస పోతావు పువ్వాడ అంటూ ఆమె మాట్లాడారు. నాగు పాముకు పాలు పోసి పెంచినా కాటు వేస్తుందని.. అలాగే పువ్వాడకి ఎంత చేసినా పాము లాగానే వ్యవహరిస్తారని విమర్శలు గుప్పించారు. బీజేపీ, బీఆర్ఎస్ మిలాకత్ అయ్యాయని ఆమె ఆరోపించారు. ఐటీ దాడులు కాంగ్రెస్ నేతలకు కొత్త కాదన్నారు కాంగ్రెస్ నేత రేణుకా చౌదరి. ఐటీ వాళ్ళు పిచ్చి వెదవలు అంటూ రేణుక.. ఇళ్లల్లో డబ్బులు పెట్టుకుని ఉంటామా అంటూ వ్యాఖ్యానించారు. పోలీసు కార్లలో డబ్బులు వెళ్తున్నాయని ఆమె ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌లో కోవర్టులు ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీలలో మా కోవర్టులు ఉన్నారన్నారు. కాంగ్రెస్ పవర్‌లోకి వస్తే.. బీఆర్ఎస్ వాళ్ళ పవర్ కట్ అవుతోంది కదా అంటూ మాట్లాడారు. కేసీఆర్ నిజమే చెప్తున్నారని రేణుక చౌదరి అన్నారు.

# ఎన్నికల కోడ్‌లోనూ మద్యం దందా

- బడ్డీ కోట్లల్లో జోరుగా మద్యం విక్రయాలు
- వైన్ షాపులకు సమయం ఉంటుంది కానీ బెల్ట్ షాపులకు సమయం లేదు
- ఎక్సైజ్ శాఖ అధికారుల చర్యలు శూన్యం
- దీనిపై అధికారులు ఏమి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి



బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:

మండల కేంద్రంలో బెల్ట్ షాపుల లో మద్యం దందా జోరుగా నడుస్తున్నాయి. గల్లికో బెల్ట్ షాపు తయారైనవి. మంచినీళ్లు దొరకని షాపులు ఉన్నాయంటే అతిశయో క్తికాదు గానీ, మద్యం దొరకని చోటంటూ లేకపోవడం గమనార్హం. పట్టపగలే బహిరంగంగానే బెల్ట్ షాపుల నిర్వాహకులు మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. మమ్మల్ని ఎవరు ఏమి చేయరు అన్నట్లుగా వారి దందా కొనసాగుతుంది. వీరికి ఎక్సైజ్ అధికారుల ప్రోత్సాహం బాగానే ఉన్నదని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. నివాస గృహాలు, రోడ్ల వెంబడి చిన్న చిన్న బడ్డీ కోట్లల్లో కావలసినంత మద్యం దొరుకుతోంది. వైన్ షాపుల్లో సమయానికి మద్యం లభిస్తుందో లేదో తెలియదు కానీ బెల్టు షాపుల్లో మాత్రం 24 గంటలు అందుబాటులో ఉంటోంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న ఈ బెల్ట్ షాపు దందాలకు వర్తించదా అంటూ ప్రజలు మండిపడుతు న్నారు. వైన్ షాపులకు ఒక సమయం సందర్భం ఉంటుందేమో కానీ, ఈ బెల్ట్ షాపులకు మాత్రం సమయం సందర్భం లేకుండా మద్యం విక్ర యాలు సాగిస్తున్నారు. సామాన్యులు పొద్దంతా పని చేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. వైన్ షాపుల నుంచి ఎమ్మార్పీ ధరలకు కొనుగోలు చేస్తున్న బెల్టు షాపుల నిర్వాహకులు ఒక్కో క్వార్టర్‌పై 20 రూపాయల నుండి 40 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగి స్తున్నారు. బెల్ట్ షాపుల్లో సిట్టింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తూ మందు బాబులను ఆకట్టు కుంటున్నారు. వైన్ షాపుల్లో మందుబా బులకు దొరకని బ్రాండ్ బెల్ట్ షాపుల్లో దొరుకుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

**ఎక్సైజ్‌శాఖ అధికారుల చర్యలు శూన్యం..**

ఎన్నికల కోడ్ లో గ్రామాల్లో విచ్చల విడిగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనీ విమర్శలు వస్తున్నాయి. అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించుకో వడం లేదని జోరుగా ప్రచారం నడుస్తుంది. బెల్టు షాపుల నుంచి వారికి నెలవారీ మామూళ్లు అందుకుంటున్నారని బహిరంగ ప్రచారం జరుగుతోంది. అందుకే బెల్ట్ షాప్ నిర్వాహకుల మద్యం దందా 3 క్వార్టర్లు, 6 బీర్లు గా కొనసాగుతుందని గ్రామంలో పలువురు చర్చించుకుంటున్నారు. దీనిపై అధికారులు ఏమి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి.

# 23న మధిరకు రాహుల్ రాక

బోనకల్ కెరటం న్యూస్ ప్రతినిధి:

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటన లో బాగంగా ఈనెల 23న మధిరలో రాహుల్ గాంధీ రానున్నారు. సభ ఏర్పాటుకు కాంగ్రెస్ నాయకులు కసరత్తు చేస్తున్నారు. ఆ దిశగా సమాలోచనలు చేస్తున్న పిసిసి నాయకత్వం కాంగ్రెస్ శ్రేణులు,జిల్లాలో పదికి 10 స్థానాలు కాంగ్రెస్ కైవసం కై ప్రచారం ముమ్మరం చేసే దిశలో రాహుల్ పర్యటన జరుగుతుందన్నారు.ఇప్పటికే జిల్లాలో కాంగ్రెస్ జోరు పెంచుకున్నదని,రాహుల్ రాకతో కాంగ్రెస్ లో మరింత జోష్ వచ్చే అవకాశం ఉన్నదని, కాంగ్రెస్ అధికారాన్ని ప్రజలు స్వాగతిస్తున్నా రని, రోజు రోజుకి వేడెక్కుతున్న రాజకీయాల్లో వేగంగా సమీకరణలు మారుతున్నాయని, అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పావులు కదుపుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. కావున ఈ నెల 23న జరిగే రాహుల్ గాంధీ సభను కాంగ్రెస్ నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై విశేష ఆదరణ

– నియోజకవర్గ కోఆర్డినేటర్ నల్లపు దుర్గాప్రసాద్

భద్రాచలం–కెరటం న్యూస్:

కాంగ్రెస్ పార్టీ వారు గ్యారెంటీ పథకాలపై ప్రజలను విశేష ఆదరణ వస్తుందని ఈ ఆరు పథకాలను నమ్మిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం కోఆర్డినేటర్ నల్లపు దుర్గాప్రసాద్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవికుమార్ లు అన్నారు కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండలం బూత్ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం ములకపాడులో మంగళవారం జరిగింది మండల అధ్యక్షులు లంక అబ్బులు గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా చేసినవారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్, మహిళా డిక్లరేషన్, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ లను ప్రజలలోకి ఇంటింటికి తీసుకు వెళ్లి ఓటు నెభ్యర్థించి ఎన్నికలలో భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పోదెం వీరయ్య ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు పదేళ్లు కెసిఆర్ కుటుంబ పాలనతో విసుగు చెందారని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మా ఆశలు ఆశయాలు నెరవేరుతాయని రైతులు నిరుద్యోగ యువత బడుగుబల హీన వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు కార్యకర్తలుకు తగు సూచనలు, సలహాలను తెలియజేసారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ సీనియర్ నాయకులు,ముఖ్యకార్యకర్తలు బూత్ కమిటీ మెంబెర్స్ , పలువురు పార్టీ సర్పంచ్ లు పాల్గొన్నారు.



# తుమ్మల సతీమణి ప్రచారం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం నకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ వారి సతీమణి శ్రీమతి తుమ్మల బ్రమరాంభ మంగళవారం 55 డివిజన్, బ్యాంక్ కాలనీ లో సృజన అపార్ట్మెంట్, సాయి గణేష్ అపార్ట్మెంట్ మరియు బ్యాంక్ కాలనీ లో పర్యటించారు, సృజన అపార్ట్మెంట్, సాయి గణేష్ అపార్ట్మెంట్ మహిళా మణులు, అపార్ట్మెంట్ నివాసితులు మేము తుమ్మల నాగేశ్వరరావు కి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాము అని ప్రకటించారు. ఈ ప్రచారంలో పోట్ల వీరేందర్, మువ్వా లక్ష్మి, లక్ష్మి కుమారి, కండేప నేని వసంత, దమ్మాల పాటి గిరిజా రాణి, తాళ్లూరి భారతి, తన్నీరు ద్రౌపది, చిట్టూరి విజయ, కడియాల రాణి, కొల్లి పద్మ , కండె పనేని ప్రభావతి, మిక్కిలినేని సమత, మిను ముల పుష్ప , గుత్తా భవాని, చరణ కుమారి, తాళ్లూరి గోపాల రావు, శ్రీ బొప్పన సాయి బాబా,శ్రీ యలమంచిలి సూర్యనారాయణ, నంబూరి సత్యనారాయణ, చావ వెంకట్ రావు, బోగ్గరపు పాపారావు,శ్రీ వజ్జా శ్రీనివాస రావు, నల్లమోతు రఘు, యలమంచిలి నాగేశ్వర రావు గారు,మహిళామణులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానండి

- ఆళ్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుంగ రాములు

బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:

మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లో చేరినట్టుగా బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేయటం మానుకోవాలని, ఇటువంటి దిగజారుడు రాజకీయాలు మానండని ఆళ్ళ పాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుంగ రాములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి పార్టీ వారికే కండువాలు కప్పుకొని కావాలనే రాజకీయాలు కోసం ఇటువంటి పనులు చేస్తా ఉన్నారు. అందులో ఒక వ్యక్తికి మాత్రమే కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం ఉండేది అది కూడా గత నెలలో పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులకు వాట్సప్ ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. ఆరోజు నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారనీ, మిగతా ఇద్దరికి అసలు కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం లేదనీ, వారు ఎన్నో రోజుల నుంచి బిఆర్ఎస్ పార్టీలోనే తిరుగు ఉన్నారని ఆయన మీడియా సమావేశంలో తెలియజేశారు.



# ఆళ్ళపాడు బీఆర్ఎస్‌లో చేరికలు

బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో మంగళవారం వివిధ పార్టీల నుండి జడ్పీ చైర్మన్ లింగాల కమల్రాజు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి లింగాల కమల్ రాజు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేశారు. పార్టీలో చేరిన కొత్తవారు, పాతవారు అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషిచేసి, మదిర నియోజకవర్గంలో బిఆర్ఎస్ విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కెసిఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని, చేరిన వారు కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ మరీదు వెంకయ్య గౌడ్, అల్లిక కాశయ్య, పదిలం కొండలు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, నాయకులు పారా ప్రసాద్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదరణలో ముందంజ

- నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే నా లక్ష్యం
- నేను మీ వాడిని
- ప్రజల కష్ట, నష్ట, సుఖాలలో వుంటా
- సిపిఐ ఉమ్మడి అభ్యర్థి కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, నవంబర్14(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ సిపిఎం టీజేఎస్ బలపరిచిన సిపిఐ ఉమ్మడి అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయనకు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ప్రజలు నీరాజనాలు పట్టారు. నుదుటిన తిలకం దిద్ది పూలమాలలు వేస్తూ హారతులు పడుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపిఐ మిత్రపక్షాలు నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీకి విశేష స్పందన లభించింది. మండలంలోని పలువర్గాల ప్రజలు ఆయన గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. సాంబశివరావు గత 45 ఏళ్ల నుండి నియోజకవర్గ ప్రజలకు సుపరిచితులు కావడంతో పాటు ఎన్నో ప్రజా పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి, కార్మిక కర్షక ప్రజలకు అండదండ గా నిలిచారని చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు తలలో నాలుకలా, అనునిత్యం వారి అభివృద్ధి కొరకు పాటుపడిన వ్యక్తిగా ఆయన ప్రజల మనసును చూరగొన్న గొప్ప రాజకీయ నాయకుడు కావడంతో ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రజలంతా ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నారు. ప్రచారంలో భాగంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుని అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ కార్మిక లోకానికి ఎనలేని కృషి చేసిన వ్యక్తిగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా మీ ముందుకు వచ్చా, ఈ ఎన్నికల్లో కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో శాంతిభద్రతలు కరువయ్యాయని, ప్రజలు అనునిత్యం భయంతో బ్రతకాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. బెదిరింపులు అదిరింపులు చేస్తూ నియోజకవర్గాన్ని పట్టి పీడించి తింటున్న వారి నుండి విముక్తి కలిగించేందుకు ప్రజల మనిషిగా మీ ముందుకు వస్తున్నారని తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి గెలిపిస్తే దోపిడీ అరాచక మొక్కల నుండి విముక్తి కలిగిస్తానని చెప్పారు బిజెపి, బి ఆర్ ఎస్ రెండు ఒకటే అని మండిపడ్డారు.

రాష్ట్రంలో కెసిఆర్ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని ఎవరికీ అనుమానం రాకుండా ప్రాజెక్టుల వ్యయాన్ని పెంచేస్తూ కోటానుకోట్లు వెచ్చించి కమిషన్ల పేరిట భారీ మొత్తంలో కాజేసీ కూడ పెట్టారని ఇప్పుడు ఆ మొత్తాన్ని బయటకు తీసి ఎన్నికల్లో వెదజల్లి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు కుయు క్తులు పన్నుతున్నారని చెప్పారు. నిధులు నీళ్లు నియామ కాల పేరుతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, మిగులు బడ్జెట్ తో ప్రారంభ మైన ఈ రాష్ట్రం ఇప్పుడు కోటానుకోట్ల అప్పులు మునిగి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల పేరిట నోటిఫికేషన్లు వేసి పేపర్ లీకేజీలు చేసి కోర్టుల్లో కేసులు వేయించి పరీక్షలు రద్దు చేస్తుంది ఈ ప్రభుత్వమేనని ఈ పాలకులకు నిరుద్యోగుల ఉసురు తప్పక తగులుతుందని అన్నారు. సబ్బండ వర్గాల ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో గోసపెడు తున్నారని ప్రభుత్వ పథకాలను టిఆర్ఎస్ జండాలు మోసిన వారికి ఇస్తూ మిగతా వారిని అవమాన పరుస్తు న్నారని చెప్పారు. కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ దేశ భవిష్య త్తును సర్వనాశనం చేస్తుందని, మతోన్మాద పోకడలతో ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నారని చెప్పారు. సదరు ఈ రెండు పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నా యని వీరిని పారద్రోహుల కుంటే ముందు తరాల జీవితాలు చీకటమయం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, తెలంగాణ జన సమితి నాయ కులు నాగ సీతారాములు, తూము చౌదరి, పూనెం శ్రీని వాస్, సిపిఐ మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస రావు, మైనార్టీ నాయకులు గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలంలో అడుగు పెట్టకుండా ఓట్లు ఎందుకు వేయాలి..!?

- రామయ్యకు గౌరవం ఇవ్వని బిఆర్ఎస్ నాయకులను తరిమికొట్టాలి
- భద్రాచలం ప్రజల ఓట్ల కోసం కల్లిబొల్లి మాటలతో నాటకాలు
- భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్

**భద్రాచలం, నవంబర్14(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి రామయ్య దర్శనానికి భద్రాచలంలో అడుగు పెట్టని సీఎం కేసీఆర్‌కు భద్రాచలం ప్రజలు ఓట్లు ఎందుకు వేయాలని, భద్రాచలం రామయ్యకు గౌరవం ఇవ్వని ఈ బిఆర్ఎస్ నాయకులను ప్రజలు తరిమికొట్టాలని భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ అన్నారు. సీఎం కేసీఆర్‌కు భద్రాచలం రాముయ్య పై కానీ, భద్రాచల ప్రాంత ప్రజలు కానీ అవసరం లేదని స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నప్పటికీ, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఒక్క అవకాశం ఇవ్వండి అని అడగటం వాళ్ళ అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. మంత్రులు లేదా పెద్ద హోదాలో ఉన్న వారు, ఎవరు వచ్చినా ముందుగా భద్రాచల రాముని దర్శించుకున్నకే ఏ పని అయినా ఏ మీటింగ్ అయినా మొదలుపెట్టడం ఆనవాయితీ అని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బి.ఆర్.ఎస్ అధినేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, ఆయన కుటుంబ సభ్యులు రామయ్యను దర్శించు కుంటే తమకేదో నష్టం జరుగుతుందనే రీతిలో ప్రవర్తిస్తున్నార న్నారు. బిఆర్ఎస్ అధినేతకు భద్రాద్రి రామయ్య చెంతకు వచ్చే అవసరం లేదు కానీ, భద్రాచలం ప్రజల ఓట్ల కోసం మాత్రం ఇక్కడ బిఆర్ఎస్ నాయకులు కల్లిబొల్లి మాటలతో నాటకాలు ఆడుతున్నారని తెలిపారు. భద్రాచలం రామాలయ అభివృద్ధిని పట్టించుకోని బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, మన వేలితో మన కన్నెపొడిచే విధంగా ఈ ప్రాంతాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి జల సమాధి చేస్తారని ఆరోపించారు. మనల్ని పట్టించుకోని, మనం అవసరం లేదనుకున్న నాయకుడు కావాలా.. మన కోసం నీతి,నిజాయితీగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య కావాలో నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. భద్రాచల ప్రాంత సమస్యలపై సీఎం కేసీఆర్ పై ధైర్యంగా కేసు పెట్టిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి భద్రాచల ప్రాంత అభివృద్ధికి బాటలు వేయాలని భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ కోరారు.

## సెయింట్ జోసెఫ్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

**చుంచుపల్లి, నవంబర్14(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామపంచాయతీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ జార్జిరెడ్డి, బ్రదర్ అభిలాష్, ఎస్పీఎల్ సమీర్ అలీ, జీపీఎల్ నైనిశా విచ్చేశారు. అనంతరం ముఖ్య అతిథుల మరియు కేజీ పిల్లల చేతుల మీదుగా పండిత్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.





ఎల్‌కేజీ, యూకేజీ ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్స్ మెడల్స్ ఇవ్వడం జరిగింది. అనంతరం బాలల దినోత్సవం గురించి స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జార్జిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ జార్జిరెడ్డి, బ్రదర్ అభిలాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా

**పాల్వంచ, నవంబర్14(కెరటం ప్రతినిధి)**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచకు యూనివర్సిటీ గ్రాండ్స్ కమిషన్ న్యూఢిల్లీ వారు స్వయం ప్రతిపత్తి హెూదాన్ని మంజూరు చేశారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఈ అర్హత సాధించిన మొదటి డిగ్రీ కళాశాల గా ఉమ్మడి ఖమ్మం లో రెండవ కళాశాలగా గుర్తింపు పొందింది దీని ద్వారా కళాశాల మరింత అభివృద్ధి చెందుతుందని నూతన కోర్సులు ప్రవేశపెట్టుకునే అవకాశం కలుగుతుందని పారిశ్రామిక ప్రాంతమైన మరియు ఏజెన్సీ ప్రాంత జిల్లాగా గుర్తింపు పొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థానిక అవసరాలకు తగ్గట్లుగా నూతన కోర్సులను ప్రవేశపెట్టే అర్హత కలుగుతుంది ఈ స్వయం ప్రతిపత్తి హోదా పాల్వంచకు ఏ గ్రేడ్ ద్వారా పొందడం వలన 2024-25 సంవత్సరం నుండి 203-34 అనగా 10 సంవత్సరాలకు ఇది వస్తుందని తెలియజేశారు తద్వారా కళాశాల మరింత అభివృద్ధి చెంది విద్యార్థులకు మరింత చేరువ అయ్యే అవకాశం కలుగుతుంది. గత ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ విద్యార్థుల ప్రవేశాలలో మరియు రిజల్ట్ లో విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలలో అభివృద్ధి సాధించడం ద్వారా ఇది సాధ్యమైనదని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య తెలియజేశారు స్వయం ప్రతిపత్తి హెూదాని పొందినందుకు కళాశాల విద్య కమిషనర్ శ్రీమతి వాకాటి కరుణ , ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీ నవీన్ మిట్టల్ ఐఏఎస్, జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి యాదగిరి, జాయింట్ డైరెక్టర్ డి ఎస్ ఆర్ రాజేంద్ర సింగ్, ఏ జీవో ప్రొఫెసర్ బాల భాస్కర్ అభినందనలు తెలియజేశారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

- సింగరేణి సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులు సహకరించాలి
- కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్
- టీబీజీకేఎస్ ఆఫీసు నందు ముఖ్య నాయకుల సమావేశం
- కొత్తగూడెం అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని తీర్మానం



**కొత్తగూడెం, నవంబర్14(కెరటం ప్రతినిధి)**

బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, సింగరేణి సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులు సహకరించాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ తెలిపారు. మంగళ వారం రామవరం టీబీజీకేఎస్ ఆఫీసు నందు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ అను బంధ సంస్థ అయిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు తీర్మానించారు. ముఖ్యం గా కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, ఓపెన్ కాస్ట్, అన్ని డిపార్ట్మెంట్లలో పనిచేయుచున్న ఉద్యోగులందరూ కొత్తగూడెం అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును భారీ మెజార్టీతో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు తీర్మానించారు.

అనంతరం ఎండి రజాక్ మాట్లాడుతూ.. వనమా వెంకటేశ్వర రావును గెలిపించుటకు అందరూ సహకరించాలని, ఇది వరకు వీకే-7, మూత పడిన సమయంలో ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగు లకు ఇక్కడే ఉండేటట్లు వారు సహకరించారని, జీ.కే ఓ.సి.పి,లలో పనిచేయు చున్న ఉద్యోగులను కూడా కొత్తగూడెం ఏరియాలోనె అడ్జస్ట్ చేసే విధంగా వారు యాజమాన్యంతో మాట్లాడి ఇక్కడే ఉండేటట్లు ఒప్పించడం జరిగిందని, ప్రతి ఒక్క ఉద్యోగి వారి కుటుంబ సభ్యులతో కలిసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సెక్రెటరీ కూసన వీరభద్రం, ట్రెజరర్ గోపు కుమారస్వామి, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎస్కే గౌస్, చెరిపల్లి నాగరాజు, ఎం.డి సత్తార్ పాష, శనగరపు కుమార్,కే నటరాజ్, జి.ఎం కమిటీ మెంబర్ వల్లాల శంకర్, సెంట్రల్ కమిటీ మెంబర్ ఈ.మోహన్ రెడ్డి, జల్లి కిరణ్, బ్రాంచ్ సెక్రటరీ సందీరి శ్రీనివాస్,గడప రాజయ్య, నాయకులు సకినాల సమ్మయ్య, మంగ రమేష్, భరత్, డి. శంకర్ బాబు, క్రాంతి కుమార్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరు లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






## సెయింట్ పాల్స్ లూథరన్ స్కూల్ నందు ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**భద్రాచలం, నవంబర్14(కెరటం ప్రతినిధి)**

భద్రాచలం స్థానిక పాఠశాల అయిన సెయింట్ పాల్స్ లూథరన్ స్కూల్ నందు ఘనంగా బాలల దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గెస్ట్‌గా రెవ. డా. కె.సుధాకర్ రాజా రత్నం పాల్గొని విద్యార్థులను ఉద్దేశిస్తూ వారికి తమ అమూల్యమైన సూచనలను సలహాలను ఇచ్చి విద్యార్థులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ కె.అబ్రహం, ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ కె.రాధా మంజరి, డైరెక్టర్ రాజేష్ విద్యార్థులను ఉద్దేశించి పండిత్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజును పురస్కరించుకొని వారి గుర్తుగా బాలల దినోత్సవం కార్యక్రమాన్ని జరుపుకుంటామని తెలియజేస్తూ విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ఫౌండర్ రెవరెండ్ సతీష్ పాల్రాజు జన్మదినం సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులందరూ ఆట పాటలతో బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.



## బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులుగా వెంకన్న

**ఇల్లందు,నవంబర్ 14(కెరటం ప్రతినిధి)**



బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ అజ్మీర వెంకన్న నియమితులయ్యారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఇర్ప రవికుమార్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. దేశ జనాభాలో 85% కంటే ఎక్కువ ఉన్న బహుజనులు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని వారిని ఏకం చేసి రాబోయే కాలంలో బహుజన రాజ్యం కోసం కృషి చేస్తామన్నారు. అందరికీ సమాన రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితిలో రావడానికి బహుజన్ సమాజ్ పార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు. భవిష్యత్తు మారాలంటే బహుజనులకు రాజ్యాధికారం రావాలని దానికోసం అహర్నిశలు కష్టపడతామన్నారు. ఇల్లందు గడ్డమీద కచ్చితంగా నీలి జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థి బాదావత్ ప్రతాప్,జిల్లా కార్యదర్శి లేతకుల కాంతారావు, జిల్లా సీనియర్ నాయకులు పప్పుల గోపీనాథ్, రాయల శ్రీనివాస్, మండల నాయకులు రాజు, ప్రకాష్, మంగీలాల్, కాశీరాం, రాజేష్, వాసు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## వంధ్యత్వ సమస్యను అధిగమించండి

- ఒయాసిస్ ఫెర్టిలిటీ డాక్టర్ కీర్తన
- టోలిచౌకిలో గర్భం దాల్చిన తల్లులకు సత్కారం

**హైదరాబాద్, నవంబర్ 14(కెరటం ప్రతినిధి)**

వంధ్యత్వ సమస్యను జంటలు అధిగమించాల్సిన అవసరం ఉందని ఒయాసిస్ ఫెర్టిలిటీ, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ వీ కీర్తన తెలిపారు. టోలిచౌకిలో గల ఒయాసిస్ ఫెర్టిలిటీలో ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చిన తల్లులందరినీ మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో 28 మిలియన్లకు పైగా జంటలు వంధ్యత్వ సమస్యను కలిగి ఉన్నారన్నారు. వీరిలో మూడు శాతం మంది మాత్రమే సంతానోత్పత్తి సహాయాన్ని తీసుకుంటున్నారని పేర్కొన్నారు. భయాల నుంచి బయటపడాలన్నారు. ఈ సమస్యను అధిగమించడానికి సంతానోత్పత్తి నిపుణుల సహాయం తీసుకోవాలన్నారు. అవగాహన అత్యంత ఆవశ్యకమన్నారు.

# నేటి బాలలే రేపటి

# భావిభారత పౌరులు

- పిల్లలే మన జాతి భవిష్యత్తు మూలస్తంభాలు
- దేశానికి మొట్టమొదటి ప్రధానిగా నెహ్రూ సేవలు అద్వితీయం
- జర్నలిస్ట్ ఫోరం ఆఫ్ భద్రాద్రి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు ఆనంద్, జోసెఫ్
- జర్నలిస్ట్ ఫోరం ఆఫ్ భద్రాద్రి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు
- నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించిన కమిటీ సభ్యులు

**భద్రాచలం, నవంబర్14(కెరటం ప్రతినిధి)**

నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, పిల్లలే మన జాతి భవిష్యత్తు మూలస్తంభాలని, దేశానికి మొట్టమొదటి ప్రధానిగా నెహ్రూ సేవలు అద్వితీయమని, ఆయన కృషిని భవిష్యత్తు తరాలకు అందించాలని జర్నలిస్ట్ ఫోరం ఆఫ్ భద్రాద్రి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు ఆనంద్, జోసెఫ్ కుమార్ అన్నారు. జర్నలిస్ట్ ఫోరం ఆఫ్ భద్రాద్రి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు కమిటీ లీగల్ అడ్వైజర్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది మల్లెల సత్యనారాయణ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి జర్నలిస్టు ఫోరం ఆఫ్ భద్రాద్రి కమిటీ సభ్యులు పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం జర్నలిస్ట్ ఫోరం ఆఫ్ భద్రాద్రి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు ఆనంద్, జోసెఫ్ మాట్లాడుతూ.. బాలల హక్కులు, విద్య, పిల్లల సంక్షేమం గురించి అవగాహన పెంచడానికి భారతదేశం అంతటా బాలల దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14 న భారతదేశం యొక్క మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజున జరుపుకుంటారన్నారు. అతను పిల్లలను ఇష్టపడేవాడని, ఈ రోజున, భారతదేశం అంతటా పిల్లల కోసం అనేక విద్య, ప్రేరణ కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. భారతదేశంలో, 1948 నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని, దీనిని ఫ్లవర్ డే అని కూడా పిలుస్తారని తెలిపారు. భారతదేశం మొదటి ప్రధాన



మంత్రి, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, పిల్లలను కూడా చాలా ఇష్టపడే వారి జ్ఞాపకార్థం, అతని పుట్టినరోజును చాలా ఉత్సాహంగా ఈ వేడుకలు జరుపుకుంటారని పేర్కొన్నారు. మన దేశంలో బాలల హక్కులు, స్వేచ్ఛ, విద్యను పరిరక్షించడానికి, బాలల దినోత్సవాన్ని జరుపుకునే ప్రక్రియ ప్రారంభించారన్నారు. సమాజ అభివృద్ధిలో పిల్లల ప్రాముఖ్యత గురించి మరింత అవగాహన కల్పించాలని కోరారు. మొదట్లో బాలల దినోత్సవ వేడుకలు ప్రభుత్వం నిర్వహించే ధరల పంపిణీ వేడుకలు, కార్యక్రమాలకే పరిమితమయ్యాయని. కానీ ఇప్పుడు, సమాజంలో ప్రబలంగా ఉన్న పిల్లల నేరాలు, అన్యాయాల గురించి అవగాహన కల్పించడానికి పాఠశాలలు, సంఘాలు, ఇతర క్లబ్‌ల ద్వారా భారీ వేడుకలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. పిల్లలే మన జాతికి భవిష్యత్తు మూలస్తంభాలన్నారు. విద్యార్థుల జీవితాలపై ప్రభావం చూపడానికి పాఠశాలలు అత్యంత బాధ్యత వహిస్తాయని, అందువల్ల బాలల దినోత్సవాన్ని అత్యంత ప్రాముఖ్యత, పరిపూర్ణతతో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాడి వెంకటేశ్వరరావు, అనిల్ రామాచారి సాయిబాబా, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మగౌరవం... ఆత్మవిశ్వాసంతో

# పోటీలో ఉన్నా

- రూ.135 ట్రాఫిక్ చాలాన్ కట్టలేదని పిర్యాదు చేసిన వ్యక్తి నిజస్వరూపం ప్రజలు తెలుసుకోవాలి
- కొత్తగూడెంకు "అతిథులు" అవసరం లేదు
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్

**కొత్తగూడెం, నవంబర్ 14(కెరటం ప్రతినిధి)**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కుతో తాను కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నట్లు బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి కామేష్ అన్నారు. మన కామేష్- మన కొత్తగూడెం కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం మున్సిపల్ వార్డుల్లో 25, 26, 27, 35వ వార్డుల్లో మంగళవారం అశేష ప్రజనీకంతో పర్యటించారు. బీఎస్పీ అభ్యర్థి కామేష్‌ను చూసి ఆటో డ్రైవర్లు సైతం తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో జనరల్ స్థానంలో దళితుడినైనా తాను పోటీ చేయడం ఇష్టం లేని ఒక వ్యక్తి తనపై తప్పుడు ఫిర్యాదులు చేశాడని అన్నారు.తనతో పాటు మరో 20 మందిపై కూడా ఫిర్యాదులు చేసినట్లు వాపోయాడు.తనపై ట్రాఫిక్ చాలన్ రూ.135 రూపాయలు కట్టలేదని పిర్యాదు చేసి అయన హెూదాను ఆయనే తగ్గించుకున్నరాన్నరు. ప్రజాక్షేత్రంలో ఎవరైనా పోటీ చేయవచ్చునని తమ అదృష్టాన్ని పరీక్షించుకోవచ్చునని తెలిపారు.తాను దొరననే అహంకారంతో తనపై పోటీ చేసేవాళ్లు గిరిజనులు, దళితులు, బీసీలు ఉండవద్దని ఒకే ఒక అక్కసుతో ఇలా వ్యవహరిం చడం తగదన్నారు.కొత్తగూడెం నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో ఓటమి పాలైన ఇంకా సదరు ఆ దొరకు బుద్ధి రావడం లేదని అన్నారు.ఇదేమి రాజరిక పాలన



కాదని ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చునని తెలిపారు.ప్రజల మధ్యలోకి వచ్చి వారి సమస్యలను పరిష్కరించి ఎన్నికల్లో గెలవాలని సూచించారు. కొత్తగూడెంకు అతిథిగా వచ్చి నోట్ల కట్టలతో డబ్బు అహంకారంతో నియోజకవర్గం ప్రజలను కొనుక్కొని ఓట్లు వేయించుకుంటానంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు.తనకు 90% పైగా ఉన్న గిరిజన దళిత బహుజనుల మద్దతు ఉందని స్పష్టం చేశారు అన్ని వర్గాలను కలుపుకొని పోతుంటే జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని,గెలుపు ఓటమి ప్రజాస్వామ్యంలో సహజమేనని గుర్తు చేశారు. గెలిచినా ఓడిన ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడమే తనకు తెలుసునని అన్నారు. ఓటమి చెందిన సదరు వ్యక్తి కనీసం నియోజకవర్గ ప్రజలను ఒక్కసారి కూడా పలకరించలేదని నామినేషన్ చివరి రోజు నోట్ల కట్టలతో కొత్తగూడెంలోకి దిగి చక్రం తిప్పుదాం అనుకుంటే కుదరదన్నారు. అనుక్షణం ప్రజల శ్రేయస్సు వారి అభివృద్ధి కోసం పోరాడే తనకు ఈ ఎన్నికల్లో ప్రజల మద్దతు ఉందని స్పష్టం చేశారు ఎవరిని కుయుక్తులు పడిన తన గెలుపును అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,సాయి,పగవల రుద్రయ్య, రయారకుల జగదీష్, అవల ప్రవీణ్ కుమార్, అముధల మధు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ సభ చారిత్రాత్మకం

## జన ప్రభంజనంతో సభ విజయవంతమైంది

- కని విని ఎరగని రీతిలో జన సందోహం
- పినపాక, భద్రాచలంలో దళితబంధును పైలట్ ప్రాజెక్టుగా ప్రకటించడం హర్షణీయం
- సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే...
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులతో విలేకరుల సమావేశం





**మణుగూరు, నవంబర్14(కెరటం ప్రతినిధి)**

లక్ష్మీపురంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ చారిత్రాత్మకమని, కని విని ఎరగని రీతిలో జన సందోహం హాజరయ్యిందని, అశేష జన ప్రభంజనంతో సభ విజయవంతమైందని, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని, పినపాక, భద్రాచలంలో దళితబంధును పైలట్ ప్రాజెక్టుగా ప్రకటించడం హర్షణీయమని, సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మంగళవారం నాడు స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికలలో భాగంగా సోమవారం నాడు పినపాక నియోజకవర్గంలోని బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఓ చారిత్రాత్మకమన్నారు. సభకు దాదాపుగా 70 వేల నుంచి 80 వేల మంది హాజరయ్యారని తెలిపారు. మరోసారి తనను గెలిపిస్తే ప్రజల ఆశీర్వాదం సీఎం కేసీఆర్ సహకారంతో పినపాక నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. తెలంగాణ అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావుని స్వయంగా చూసి వారి అద్భుతమైన ప్రసంగాన్ని చెవ్వులారా వినాలనే ఆసక్తితో అన్ని వర్గాల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారున్నారు. జనం కాలినడకన గుంపులు గుంపులుగా ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లలో స్వచ్ఛందంగా సభ స్థలానికి వేలాదిమంది చేరుకున్నారని వివరించారు. ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో తరలివచ్చారని అన్ని వర్గాల ప్రజల పెద్ద సంఖ్యలో హాజరయ్యారన్నారు. చుట్టుపక్కల రోడ్లన్నీ కూడా జనంతో నిండిపోయాయని, జన ప్రభంజనం కనిపించిందన్నారు. యావత్ దేశం తెలంగాణ అభివృద్ధి వైపే చూసే విధంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి బంగారు తెలంగాణ అభివృద్ధిగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు, సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందరి కుటుంబాలు లేవన్నారు ఇప్పటివరకు ప్రభుత్వ లబ్ధిపొందిన ప్రతి ఒక్కరికి ఆశీర్వాదం బిఆర్ఎస్‌కే ఉంటుంది అన్నారు. ఈ నెల 30 తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు.



# కొండంత అండగా నేనున్నా..

## పలు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు





**మణుగూరు, నవంబర్14(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం/ మున్సిపాలిటీ/ ఏరియాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు విస్తృతంగా పర్యటించి వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. కొమ్ముగూడెం ఏరియాకు చెందిన సున్నం పాపయ్య(32) రైలు ఢీకొని ప్రమాదవశాత్తు మరణించడంతో వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కొత్త కొండాపురం ఏరియాకు చెందిన కాటబోయిన సూరయ్య (80) అనారోగ్యంతో మరణించడంతో వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతానికి చెందిన కొదుమూరి రామారావు ఇటీవల కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మరణించడంతో వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చిక్కుడు గుంట గ్రామానికి చెందిన కీసర దేవేందర్ రెడ్డి ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో మృతుడి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామానుజారం గ్రామానికి చెందిన బాలనీ నరేష్ 22 సంవత్సరాలు మరణించడంతో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి మృతుడి పార్దేవదేహానికి నివాళులర్పించి అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# అత్యవసర వైద్య చికిత్సలకు కేరాఫ్‌గా

# శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్

- దీపావళి వేడుకల్లో పేలిన చేతిలోనే హైడ్రోజన్ బాంబు
- ప్రమాదంలో పూర్తిగా నుజ్జునుజ్జు అయిన యువకుడి చేతి వేళ్లు..
- హుటాహుటిన శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌కు తరలింపు
- 3గంటల పాటు శ్రమించి తిరిగి వేళ్లను అమర్చిన ఆస్పత్రి బృందం
- ప్రాణాపాయం నుంచి రక్షించి త్వరితగతిన కోలుకునేలా వైద్యం
- అనునిత్యం ప్రజలకు అందుబాటులో వైద్యం మా ప్రత్యేకత
- ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శైలేష్‌కుమార్







ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శైలేష్‌కుమార్

**చుంచుపల్లి, నవంబర్14(కెరటం ప్రతినిధి)**

అత్యవసర వైద్య చికిత్సలకు కేరాఫ్‌గా చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ బైపాస్ రోడ్డులోని శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ నిలుస్తోంది. దీపావళి పండుగ పురస్కరించుకుని టపాసులు కాలుస్తున్న సందర్భంగా ప్రమాదవశాత్తూ ఓ యువకుడి చేతిలో హైడ్రోజన్ బాంబు పేలడంతో చేతి చిటికెన వేలుతో పాటు పలుచోట్ల గాయాలయ్యాయి. హుటాహుటిన శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌కు తరలించగా... పండుగ నాడు సైతం అందుబాటులో ఉండి ఆ యువకుడిని రక్షించారు ఇక్కడి వైద్యులు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన యువకుడు(34) దీపావళి రోజున టపాసులు పేలస్తున్నాడు. ఈ క్రమంలో హైడ్రోజన్ బాంబ్‌ను పేల్చబోతుండగా, అది కాస్తా ప్రమాదవశాత్తూ చేతిలోనే పేలిపోయింది. ఈ ఘటనలో ఎడమ చేయి చిన్న వేలు, ఇతర భాగాలకు గాయాలయ్యాయి. చిన్న వేలు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. వెంటనే చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ బైపాస్ రోడ్డులోని శ్రీ కృష్ణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌కి తీసుకుని వచ్చారు. ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శైలేష్‌కుమార్, ప్రముఖ అనస్థీషియా, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ ఎంబిబిఎస్ ఎండి డాక్టర్ నడికుడి వేణుగోపాల్ వెంటనే స్పందించి, శస్త్ర చికిత్స అవసరం తెలుపుతూ, కుటుంబ సభ్యులకు, పేషంట్‌కు ఈ సర్జరీ గురించి వివరించారు. అతి తక్కువ సమయంలో పూర్తి స్టాఫ్‌ని ఏర్పాటు చేసి, దాదాపు మూడు గంటలు పాటు శ్రమించి, పూర్తిగా నుజ్జైన వేలిని, సగం వరకు తొలగించి, మిగితా సగం వేలిని కాపాడి, అత్యంత జాగ్రత్త, నిబద్ధతతో ఆపరేషన్‌ను విజయవంతంగా చేశారు. అనంతరం ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శైలేష్‌కుమార్ మాట్లాడుతూ... ప్రస్తుతం పేషంట్ పరిస్థితి బాగుందని, త్వరలో కోలుకుంటాడని తెలిపారు. పండగరోజు ఇలాంటివి జరగడం, తాము 24/7 అందుబాటులో ఉండటం, త్వరగా సర్జరీ చేయడం ఇది శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మొత్తం టీమ్‌దేనని తెలిపారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి కార్పొరేట్ వైద్యాన్ని అతి తక్కువ ధరకే అందించాలన్న సంకల్పంతో ఈ ఆస్పత్రిని నిర్వహిస్తున్నామని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి సైతం ఓ.పి ఫీజులు లేకుండా వారికి మంచి వైద్యం అందిస్తున్నామన్నారు. పండుగల సమయాల్లో అత్యంత జాగ్రత్తతో జరుపుకోవాలని, ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అనునిత్యం బాధితులకు అండగా ఉంటుందని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శైలేష్‌కుమార్ తెలిపారు.

# కొత్త.. పాత.. తేడా లేదు

- అందరూ ఒక్కటే..అందరికీ ఒక్కటే లక్ష్యం..
- కోరం కనకయ్య గెలుపు ఖాయం..
- ఖమ్మం మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వ విజయ్ బాబు
- ఇల్లందు నియోజకవర్గస్థాయి బూత్ కమిటీ సమావేశం





**ఇల్లందు,నవంబర్14(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ పార్టీలో కొత్త పాత తేడా లేదు అందరూ ఒక్కటే..అందరికీ ఒక్కటే లక్ష్యం..హస్తం గెలుపు అని ఖమ్మం మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వ విజయ్ బాబు అన్నారు. మంగళవారం జడ్పీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఇల్లందు నియోజకవర్గస్థాయి బూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని ప్రతి పోలింగ్ బూత్ కు వందమందికి ఒక కాంగ్రెస్ పోలింగ్ ఏజెంట్ ఉంటాడని,ప్రతి గ్రామ పంచాయతీకి ముగ్గురు కాంగ్రెస్ పోలింగ్ ఏజెంట్లు ఉంటారని,ప్రతి ఒక్కరు కలిసిమెలిసి కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపుకు కృషి చేయాలన్నారు.తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని,కల్వకుంట్ల కుటుంబాన్ని ఫామ్ హౌస్ కే పరిమితం చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీములతో అసెంబ్లీ ఎన్నికల ముందుకు వస్తుందని ప్రతి ఒక్క కార్యకర్త గ్యారెంటీ స్కీములను గడపగడపకు చేరవేయాలని మన ముందుంది ఇంకా 15 రోజులు సమయం మాత్రమే,ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త అభ్యర్థి గెలుపు కోసం కష్టపడాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్ర కాంట్రాక్టర్లే పెత్తనం చేలాయించడం ఏమిటని విమర్శించారు. ముచ్చటగా మూడోసారి ఇల్లందులో కాంగ్రెస్ జెండా ఎగురుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,గార్ల జడ్పిటిసి జటోత్ ఝాన్సీ,ఎంపీపీ చీమల నాగరత్నమ్మ,సర్పంచులు,ఎంపిటిసిలు,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ న్యాయవాది మల్లెల ఉషారాణి

**చుంచుపల్లి, నవంబర్14(కెరటం ప్రతినిధి)**



రాంనగర్ నందలిసెంట్ జేవియర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మల్లెల ఉషారాణి అడ్వకేట్‌ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్లెల ఉషారాణి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని, పిల్లలు చిన్నప్పటినుండి క్రమశిక్షణతో పెరగాలని, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తూ విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారని, ఉపాధ్యాయులు మీ ఉన్నతికై తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తూ మిమ్మల్ని ప్రయోజకులను చేయాలని తాపత్రయ పడుతుంటారని, మీరు ప్రయోజకులై మీరు చదివిన స్కూల్‌కి పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. బాల బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సా హంగా పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఆటలు, డాన్స్, పోటీలలో పాల్గొన్న ప్రతిభావంతులకు బహుమతి ప్రదానోత్సవం ముఖ్యఅతిథి ద్వారా జరిగినది. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ ఫాదర్ బాలస్వామి, ప్రిన్సిపాల్ సిస్టర్ జాస్మిన్, ఫాదర్ ప్రతాప్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.